సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
శనివారం, 1, జూలై, 2023



తిరుపతమ్మకు బోనాలు

పెనుగంచిప్రోలు: ఆషాఢమాసం సందర్భంగా తిరుపతమ్మవారిని శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.



ఆలయ అభివృద్ధికి విరాళం

గంపలగూడెం: పెనుగొలనులోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన వెలిశాల సుబ్బారావు రూ. లక్షను తన తండ్రి పేరిట విరాళంగా అందజేశారు.



ముస్తాబైన ఇంద్రకీలాద్రి

ఇంద్రకీలాద్రి: దుర్గగుడిలో శనివారం నుంచి శాకంబరీదేవి ఉత్సవాలు నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను దేవస్థానం చేపట్టింది.

న్యూస్‌రీల్

దుర్గమ్మకు పెద్ద ఎత్తున సారె సమర్పణ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై నిర్వహిస్తున్న ఆషాఢ మాసోత్సవాలలో శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు, భక్త బృందాలు అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించాయి. పెనుగంచిప్రోలుకు చెందిన సీహెచ్ సూర్యకుమారి బృందానికి చెందిన 80 మంది, గుంటూరు జిల్లా ఉండవల్లికి చెందిన నాగరాజు బృందానికి చెందిన 50 మంది, విజయవాడకు చెందిన నాగలక్ష్మి బృందానికి చెందిన 50 మంది, ఎంపీ లక్ష్మి బృందం 50 మంది, గురవమ్మ పేరంటాల వారి బృందానికి చెందిన 50 మంది, నగరానికి చెందిన పలు భక్త బృందాలకు చెందిన మొత్తం వెయ్యి మంది అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించారు. అనంతరం భక్త బృందాలను ప్రత్యేక క్యూలైన్ ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

24 గంటలూ నాణ్యమైన విద్యుత్ సరఫరా

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 24 గంటలు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించడానికి విద్యుత్ డిస్కమ్‌లు నిబద్ధతతో పని చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జె.పద్మజనార్దనరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను సమర్థంగా పరిష్కరించే లక్ష్యంతో ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ టోల్ ఫ్రీ ఫోన్ నంబరు-1912 ఇప్పటికే విజయవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ శాఖలోని డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు స్థాయి అధికారుల ఫోన్ నంబర్లను కూడా వినియోగదారులకు తెలియజేస్తున్నామన్నారు. విజయవాడ సర్కిల్-94408 14260, గుంటూరు సర్కిల్-94408 14261, ఒంగోలు సర్కిల్-94408 11903, సీఆర్‌డీఏ సర్కిల్ పరిధిలోని 83310 20049 నంబరుకు వెంటనే సమాచారం ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు.

స్వయం ఉపాధిలో శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం జూలైలో పలు కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జూలై 2వ తేదీ నుంచి అసిస్టెంట్ డ్రస్ మేకర్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, అసిస్టెంట్ జ్యూట్ క్రాఫ్ట్ ప్రొడక్ట్ మేకర్, బ్యూటీ కేర్ అసిస్టెంట్, కటింగ్ అండ్ టైలరింగ్, మెషీన్ ఎంబ్రాయిడరీ, ఏసీ, రిఫ్రిజరేటర్ రిపేర్, హోం క్రాఫ్ట్స్, జామ్ అండ్ జ్యూస్ మేకింగ్, టెక్స్‌టైల్ ప్రింటింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, మిర్రర్ వర్క్‌ల్లో శిక్షణ తరగతులు జరుగుతాయని వివరించారు. ఆసక్తి ఉన్న వారు తమ కార్యాలయంలో నేరుగా గానీ 0866-2470420లోగానీ సంప్రదించవచ్చన్నారు.

వైద్యో దేవో భవ

ప్రాణదాతలకు ప్రణామం



ప్రభుత్వాస్పత్రి గైనిక్ వార్డులో బాలింతను పరీక్షిస్తున్న వైద్యులు

మహిళలకు ప్రసవం పునర్జన్మ వంటిదంటారు.. అమ్మా అనే పిలుపు కోసం తన ప్రాణాన్ని పణంగా పెడుతుంది తల్లి. అయితే ఆ అమ్మకే అమ్మ వంటి వారు ప్రసూతి వైద్యులు. మహిళ తొమ్మిది నెలల పాటు ఎంత జాగ్రత్తగా తన గర్భాన్ని కాపాడుకున్నా.. చివరి నిమిషంలో గైనకాలజిస్టులే వారికి సర్వం అవుతారు. ఏ చిన్న పొరపాటు జరిగినా తల్లితోపాటు కడుపులోని బిడ్డకు ప్రమాదమే. కత్తి మీద సాము వంటి ఆ పనిని ఎంతో నైపుణ్యంతో చాకచక్యంగా చేసేస్తారు మాతాశిశు వైద్యులు. ఈ క్రమంలో అనేక సవాళ్లు, చెప్ప శక్యం కాని ప్రతికూలతలు, సెకన్లలో నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయంలో కూడా ఎంతో గుండె నిబ్బరంతో ఉంటారు. ఎంత ఒత్తిడి ఉన్నా చెక్కుచెదరని ఆత్మస్థైర్యంతో కాన్పులు చేస్తారు. కేవలం తల్లి ఆరోగ్యమే కాక, పుట్టిన బిడ్డనూ సంరక్షిస్తారు. అటువంటి వైద్యులు దేవతలతో సమానమే కదా! విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలోని మాతా శిశు విభాగ వైద్యులు కూడా నిత్యం పదుల సంఖ్యలో ప్రసవాలు చేస్తూ.. ప్రాణదాతా ప్రణామం అనిపించుకుంటున్నారు. శనివారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆ ఆస్పత్రిలో సేవలు అందిస్తున్న గైనకాలజిస్టుల స్వగతం మీకోసం..

– లబ్బీపేట(విజయవాడతూర్పు)

విజయవాడ ప్రభుత్వాస్పత్రి మాతాశిశు విభాగంలో సేవలు

ప్రతి రోజు ఓపీ	500 నుంచి 600
ఇన్‌పేషెంట్స్(ప్రసూతి విభాగంలో)	250 నుంచి 270
ఇన్‌పేషెంట్స్(నవజాత శిశు విభాగంలో)	45 నుంచి 50
ప్రతి రోజూ చేసే ప్రసవాలు	35 నుంచి 40
సిజేరియన్లు	20 నుంచి 25

సుఖ ప్రసవమే లక్ష్యం..



ప్రసవం కోసం ప్రభుత్వాస్పత్రికి వచ్చే ప్రతి గర్భిణికి సుఖ ప్రసవం చేయడమే లక్ష్యంగా సేవలు అందిస్తున్నాం. ఇక్కడికి వచ్చిన వారికి ప్రసవం చేసి తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఆస్పత్రి నుంచి పంపుతున్నాం. అలా మూడున్నర దశాబ్దాల నా సర్వీసులో వేల మందికి సుఖ ప్రసవాలు చేశా. హైరిస్క్ ప్రెగ్నెన్సీ వారికి సైతం సుఖప్రసవం జరిగేలా చూస్తున్నాం. తల్లీ బిడ్డ ఆరోగ్యంగా డిశ్చార్జి అయ్యేటప్పుడు వారు మా పట్ల చూపే ఆప్యాయతలే మాకు కొండంత స్థైర్యాన్ని ఇస్తాయి.

– డాక్టర్ హిమబిందు, హెచ్‌ఓడీ, గైనకాలజీ విభాగం, జీజీహెచ్

అదృష్టంగా భావిస్తున్నా..



నా 13 ఏళ్ల సర్వీసులో పిల్లలకు వైద్యం చేయడం అదృష్టంగా భావిస్తున్నా. అందులోనూ ప్రభుత్వ సర్వీసులో పేదలకు సేవ చేయగలుగుతున్నా. అప్పుడే పుట్టిన శిశువులు బరువు తక్కువగా ఉన్నా, ఉమ్మనీరు తాగినా ఎస్ఎన్‌సీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నాం. ప్రైవేటుకు వెళ్తే రూ. 4 లక్షల నుంచి రూ. 5 లక్షలు ఖర్చు అయ్యే వైద్యాన్ని ప్రభుత్వాస్పత్రిలో ఉచితంగా చేస్తున్నాం. అందుకు అవసరమైన సౌకర్యాలను సైతం ప్రభుత్వం కల్పించింది.

– బి. సునీత, అసోసియేట్ ప్రొఫెసర్, పిల్లల వైద్య విభాగం, నోడల్ ఆఫీసర్, ఎస్ఎన్‌సీయూ

కోవిడ్ పాజిటివ్ వారికీ ప్రసవం చేశా..



పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారే ఇక్కడకు ఎక్కువగా వస్తుంటారు. వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంది. ఒక వైద్య కళాశాలలో పనిచేయడం వల్ల వైద్య విద్యార్థులకు బోధనతో పాటు, పేదలకు వైద్యం చేయగలుగుతున్నాం. కరోనా సమయంలో పాజిటివ్ వచ్చిన సమయంలోనూ ప్రసవాలు చేశా. ప్రసవాలతోపాటు, గర్భకోశ వ్యాధులకు లాపరోస్కోపిక్ సర్జరీలు నిర్వహిస్తున్నాం.

– డాక్టర్ జీవీఎస్ కరుణావతి, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రసూతి విభాగం

పేదలకు సేవ చేయగలుగుతున్నాం..



ప్రభుత్వ సర్వీసులు ఉండటంతో పేదలకు సేవ చేయగలుగుతున్నాం. నా 24 ఏళ్ల సర్వీసులో ఎంతో మందికి ప్రసవాలు చేశా. ప్రసవం తర్వాత తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని చెప్పగానే, కుటుంబ సభ్యులు చాలా సంతోషిస్తారు. వారు మా పట్ల చూపే కృతజ్ఞతాభావం చాలా సంతృప్తి నిస్తుంది. ప్రసవం కోసం ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తే చాలా ఖర్చు అవుతుంది. ఇక్కడ అన్ని సౌకర్యాలతో సుఖ ప్రసవం చేస్తున్నాం.

– డాక్టర్ ఈ. ఇందిర, అసోసియేట్ ప్రొఫెసర్, గైనకాలజీ విభాగం

సేవలతో సంతృప్తి..



ప్రభుత్వ వైద్యురాలిగా పేదలకు వైద్యం చేస్తుండటం ఆత్మ సంతృప్తిని ఇస్తుంది. పేదలకు సేవ చేసే అవకాశం మాకు దక్కుతుంది. ప్రైవేటులో అయితే ఇంత మందికి సేవ చేయలేం. అనారోగ్యంతో వచ్చిన పిల్లలకు నాణ్యమైన వైద్యంతో స్వస్థత చేకూర్చుతున్నాం. ప్రభుత్వ ప్రోత్సాహంతో రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యం అందించగలుగుతున్నాం. ప్రసవం అయిన దగ్గర నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లే వరకూ మాదే బాధ్యతగా చూస్తాం.

– జి. దీప్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్, పిల్లల వైద్య విభాగం



పండ్ల తోటల పెంపకంపై దృష్టి పెట్టండి



తోలుకోడు(మైలవరం): పండ్ల తోటల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని, పంట మార్పిడిలు అవసరమని పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ శివప్రసాద్ తెలిపారు. మైలవరం మండలం తోలుకోడు గ్రామ పంచాయతీ సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం కింద ఎంపికైన సందర్భంగా జాయింట్ కమిషనర్ శివప్రసాద్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సునీత శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, ఊర చెరువు, ఎస్సీ శ్మశాన వాటికను పరిశీలించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో ఉత్పత్తిని పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీకుమారి, అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మకు బంగారు హారం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన భక్తులు బంగారు హారాన్ని కానుకగా సమర్పించారు. తాడేపల్లికి చెందిన విద్యా వర్షిణి, సాయి సహస్రలు రూ.3.50 లక్షల వ్యయంతో 64 గ్రాముల బంగారంతో తయారు చేసిన బంగారు మామిడి పిందెల హారాన్ని సమర్పించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం తర్వాత దాతలకు చైర్మన్ కర్నాటి రాంబాబు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

'సురక్ష'కు సంసిద్ధం

- నేటి నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో శిబిరాలు
- ఎన్టీఆర్ జిల్లాలో 42, కృష్ణాలో 38 క్యాంపులు ఏర్పాటు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: పేదలకు మేలు చేసేందుకు ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టింది. గత నెల 23వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూలై 1వ తేదీన ఎన్టీఆర్ జిల్లాలో 42, కృష్ణా జిల్లాలో 38 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారు. కొన్ని ధ్రువీకరణ పత్రాలు లేక ప్రభుత్వ పథకం లబ్ధి పొందని ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొనే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. షెడ్యూల్ ప్రకారం ఎంపిక చేసిన గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న శిబిరాల్లో తగినన్ని ప్రింటర్లు, ల్యాప్ టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, స్కానర్లు, స్టేషనరీ వంటి మౌలిక సదుపాయాలు అన్ని ఉండేలా జాగ్రత్తలు తీసుకొంటున్నారు. శిబిరానికి వచ్చే వారికోసం తాగునీరు, స్నాక్స్, కూర్చోడానికి తగిన సౌకర్యాలతోపాటు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు.


ప్రతి ఇంటి తలుపు తడుతూ...

ఇప్పటికే వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు బృందంగా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించారు. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని గుర్తించి సమస్య పరిష్కారానికి కావాల్సిన పత్రాలను సేకరించారు. సచివాలయానికి వెళ్లి ఆ పత్రాలను సమర్పించి, రిక్వెస్ట్ నంబరు తీసుకొని, ఆ టోకెన్ కూడా వలంటీర్లతో కూడిన బృందం వారి ఇంటి వద్దే ఇస్తోంది. శిబిరం జరిగే రోజున వలంటీర్లు అందరూ తమ పరిధిలోని ప్రజలను సంబంధిత పత్రాలతో శిబిరానికి తీసుకొని వస్తారు. శిబిరంలో రిజిస్ట్రేషన్ డెస్క్ వద్ద టోకెన్ నంబర్ చూపాల్సి ఉంటుంది. ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి మండల లేదా మున్సిపల్ అధికారిని కలిసి, అక్కడికక్కడే వారు జారీ చేసిన పత్రాలను, ఎండార్స్‌మెంట్లను తీసుకొనేలా ఏర్పాటు చేశారు. మండల, మున్సిపల్ స్థాయి అధికారులు శిబిరానికి రాకమునుపే అన్ని పత్రాలు అభ్యర్థనలను అర్హత మేరకు ఆమోదించనున్నారు. ఏదైనా ఇతర ఫిర్యాదుల కోసం జగనన్నకు చెబుదాం డెస్క్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

11 రకాల సర్టిఫికెట్ల జారీ..

జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ వివాహ ధ్రువీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఆధార్‌కు ఫోన్‌నంబర్ అనుసంధానం, సీసీఆర్‌సీ కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు, చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా జారీ చేయనున్నారు.

ఉద్యమంలా జగనన్న సురక్ష



జిల్లాలో పేదలకు మేలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉద్యమంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లాలో జూలై 1వ తేదీన 42 క్యాంపులను ఏర్పాటు చేస్తున్నాం. వీటి పరిధిలో ఇప్పటికే ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నాం. వారికి అవసరమైన ధ్రువపత్రాలను శిబిరం అక్కడికక్కడే ఇస్తున్నాం. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– ఢిల్లీరావు, కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా

రేపు రోశయ్య విగ్రహావిష్కరణ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 90వ జయంతిని పురస్కరించుకొని జూలై 2వ తేదీ ఆదివారం సాయంత్రం 3 గంటలకు విజయవాడ మున్సిపల్ కార్యాలయం వద్ద రోశయ్య విగ్రహావిష్కరణ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పల్లపోతు మురళీకృష్ణ, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొనకళ్ల విద్యాధరరావు తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన సమావేశంలో రోశయ్య విగ్రహావిష్కరణ బ్రోచర్ ఆవిష్కరించారు.

38th ANNIVERSARY
అంజనేయ జ్యూయలరీ వారి
వార్షికోత్సవ సంబరాలు
1 జూలై 2023 నుండి
5 జూలై 2003 వరకు
బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ. 225/- తగ్గింపు
డైమండ్ జ్యూయలరీ క్యారెట్ రేటు రూ. 58,000/- నుండి
కాసస్ గాజులపై గ్రాముకు రూ. 165/- తగ్గింపు
కాయిన్స్‌కి ఈ ఆఫర్ వర్తించదు
కలర్ స్టోన్స్‌పై 10% తగ్గింపు
Conditions Apply
Since 1985
ANJANEYA JEWELLERY
Gold | Diamond | Polki | Silver | Platinum
VIJAYAWADA, MG Road, Labbipet, Tel: 0866 - 6666995
HYDERABAD | Ground Floor, KNR Square, GACHIBOWLI, Tel : +91 94416 33514

సబ్సిడీపై టమాట

- కిలో రూ.50కే అమ్మకం
- విజయవాడలోని 8 రైతుబజార్లలో ప్రత్యేక కౌంటర్లు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): టమాటా ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో మార్కెటింగ్ శాఖ రంగంలోకి దిగి సబ్సిడీపై టమాటాలు సేకరించి రైతు బజార్లలో అందుబాటులోకి తెచ్చింది. కిలో రూ. 50కే సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసింది. శుక్రవారం అమ్మకాలు ప్రారంభించింది.

8 రైతు బజార్లలో..

ఎన్టీఆర్ జిల్లాలో 14 రైతు బజార్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసి ప్రధాన నగరాలు, పట్టణ ప్రాంతాల్లోని రైతుబజార్లలో కిలో రూ.50కే అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు సబ్సిడీపై టమాటా అందించేందుకు మార్కెటింగ్‌శాఖ పలమనేరు నుంచి జిల్లాకు 10 టన్నుల టమాటా తెప్పించింది. టమాటా విక్రయాలకు నగరంలోని 8 రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. మార్కెటింగ్‌శాఖ అధికారులు రైతు బజార్లకు సమీపంలోని జనాభా, అక్కడి డిమాండ్‌ను బట్టి జిల్లాలోని ఆయా రైతు బజార్లకు టమాటా కేటాయిస్తోంది.



గాంధీనగర్ సాంబమూర్తి రోడ్డు రైతు బజార్‌లో ప్రత్యేక కౌంటర్

ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో టమాట కిలో రూ.72కు పైనే ధర పలుకుతోంది. దీంతో రైతు బజార్లలోని ప్రత్యేక కౌంటర్లలో టమాటా విక్రయాలు ఊపందుకున్నాయి. రైతు బజార్లలోని కౌంటర్లలో ఒక్కో మనిషికి కిలో చొప్పున టమాటా విక్రయిస్తున్నారు. వ్యాపారులు టమాటా కృత్రిమ కొరత సృష్టించకుండా అధికారులు చర్యలు చేపట్టారు. అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలకు ఉపక్రమించారు.

విక్రయాలు ప్రారంభం..

వినియోగదారులకు సబ్సిడీపై టమాటా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తొలి విడత జిల్లాకు 10 టన్నుల టమాటా వచ్చింది. ఈ మొత్తాన్ని డిమాండ్‌ను బట్టి జిల్లాలోని రైతు బజార్లకు కేటాయించాం. విక్రయాలు కూడా ప్రారంభించాం. శని, ఆదివారాల్లో మరో 6 టన్నులు అందుబాటులోకి వస్తుంది.

– కె.మంగమ్మ, ఏడీ, మార్కెటింగ్ శాఖ

– డాక్టర్స్ డే శుభాకాంక్షలు –
అందరికీ అందుబాటు ధరలో సంపూర్ణమైన ఆరోగ్య పరీక్షలు
NH నాగార్జున హాస్పిటల్
విలువైన ప్రాణానికి ఎనలేని రక్షణ
ఎగ్జిక్యూటివ్ హెల్త్ చెకప్
* పరీక్షల కోసం ప్రత్యేకమైన వెల్‌నెస్ సెంటర్
* కంటి చూపు, దంత సంరక్షణ పరీక్షలు
* విటమిన్ డి, విటమిన్ బి12 పరీక్షలు కూడా
* కార్డియాలజిస్ట్, గైనకాలజిస్ట్, ఫిజీషియన్, డైటీషియన్ కన్సల్టేషన్
Actual Cost ₹17,000 Offer Price ₹ 5,500
పరీక్షలు | రేడియాలజీ | కార్డియాలజీ | గైనకాలజీ
TMT / 2D Echo
అపాయింట్మెంట్ కొరకు 9346-786-949
సోమవారం నుండి శనివారం వరకు
*T & C Apply
Scan here
ఇతర వివరాల కొరకు +91 9963414242 | +91 8662463555
కానూరు, విజయవాడ | www.nagarjunahospitals.com

ప్రతి కిడ్నీ మాకు అమూల్యమే
MD (JIPMER), DM (PGI CHANDIGARH)
Chief Executive Officer
Consultant Nephrologist & Transplant Physician
Associate Professor of Nephrology
Happy DOCTORS' DAY
SINU
A Unit of Vijaya Super Speciality Hospital
డోర్ నెం. 29-26-92ఎ
సూర్యారావు పేట, విజయవాడ - 2
ఫోన్స్ : 0866- 2435300, 94401 44477
24/7 SERVICE
research media

సాక్షి Smart Economic Display
జుగ్రీ 1 డాక్టర్స్ డే సందర్భంగా స్పెషల్ హెల్త్ చెకప్ ప్యాకేజీలు
స్పెషల్ కార్డియాక్ పేషెంట్స్ ప్యాకేజి ఇ.సి.జి. - 2డి ఎకో మరియు కన్సల్టేషన్ కేవలం రూ. 1,350/-
డయాబెటిస్ చెకప్ | మాస్టర్ హెల్త్ చెకప్ | ఎగ్జిక్యూటివ్ హెల్త్ చెకప్
అనురాధ పాలీ క్లినిక్ కార్డియాక్ & డయాబెటిస్ కేర్ సెంటర్
7416547443, 7416548443

సుధీర్ టైల్స్ & సుధీర్ గ్రానైట్స్ | SREE SUDHEER CERAMICS PVT. LTD. MANUFACTURER OF DESIGNER WALL TILES
98480 10893

శ్రీ స్కిన్ క్లినిక్
స్కిన్, హెయిర్, లేజర్ & కాస్మోటాలజీ
డా॥ టి. ప్రవల్లిక MBBS, M.D. (DVL)
డెర్మటాలజిస్ట్, కాస్మోటాలజిస్ట్
✆ 83338 81626
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మా వైద్య సేవలు :
చిరునామా : ప్లాట్ నెం.102, ఆనంద నిలయం, కేసీపీ కాలనీ, కానూరు, విజయవాడ

UNION HOSPITALS
జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు
డా. జయకృష్ణ కడియాల MS (ORTHO)
2100+ కి పైగా మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు,
130+ కి పైగా రోబోటిక్ మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు
మోకీలు మార్పిడి కై ఆంధ్ర తెలంగాణాలలో పూర్తి ఆటోమేటెడ్ రోబోటిక్ సిస్టం కలిగిన మొదటి హాస్పిటల్
✆ 0866 2435355, 83949 59108

గంజాయి విక్రయించే ముఠాల ఆటకట్టు

కమిషనర్ టీకే రాణా ఆదేశాలతో విస్తృతంగా పోలీసుల దాడులు

- 24 కేజీల గంజాయితో పాటు ఆరు వాహనాలు స్వాధీనం
- పట్టుకున్న గంజాయి విలువ రూ.3లక్షలపైనే
- రెండేళ్ల నుంచి తప్పించుకొని తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ అక్బర్ బాషా అరెస్ట్



పట్టుకున్న గంజాయిని చూపిస్తున్న ఏసీపీ భాస్కరరావు, సీఐ కాశీవిశ్వనాథ్

ఆటోనగర్(విజయవాడతూర్పు): నగర పోలీసు కమిషనర్ టీకే రాణా ఆదేశాలతో పోలీసులు గంజాయి ముఠాల ఆట కట్టించారు. పటమట పోలీసులు శుక్రవారం ఓ గంజాయి ముఠాను అరెస్ట్ చేశారు. వీరి నుంచి 24 కేజీల గంజాయి, 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ సెంట్రల్ ఏసీపీ పి.భాస్కరరావు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పట్టుబడిన నలుగురిలో అక్బర్ బాషా గత రెండు సంవత్సరాల నుంచి పోలీసుల నుంచి తప్పించుకొని తిరుగుతున్నాడని తెలిపారు. ఈ నిందితుడిపై పలు పోలీస్ స్టేషన్లలో 35 కేసులు ఉన్నట్టు చెప్పారు. ఆంధ్రా, ఒడిస్సా బోర్డర్‌లోని దారకొండకు చెందిన చిట్టి నుంచి రూ.40 వేల విలువైన గంజాయి తీసుకువచ్చి విజయవాడ చుట్టు పక్కల ప్రాంతాల్లో అమ్ముతున్నట్టు చెప్పారు. ఈ నెల 29 న గంజాయిని విజయవాడ శివారుకి తీసుకువచ్చి ఎనికేపాడు విజయ ఇంజినీరింగ్ కాలేజీ సమీపంలో ఉండగా ఫోన్ సమాచారంతో పటమట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నట్టు వెల్లడించారు. అరెస్టు చేసిన వారిలో మోస్ట్ వాంటెడ్ షేక్ అక్బర్‌బాషా (పైపుల రోడ్డు సెంటరు విజయవాడ), ఎస్‌కె అక్బర్ బాషా తండ్రి నాగుల్‌మీరా (గాయత్రి రోడ్డు రామలింగేశ్వరనగర్), సజ్జల నవీన్‌కుమార్ (క్రీస్తురాజపురం), బత్తుల మహేష్ (పెనమలూరు మండలం యనమలకుదురు) ఉన్నారు. గిరిజనుల వద్ద కేజీ గంజాయి రూ.1000 కి కొనుగోలు చేసి విజయవాడకు తీసుకొచ్చి కిలో సుమారు రూ.5 నుంచి ఆరు వేల వరకు అమ్ముతున్నట్టు వెల్లడించారు.

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు చేసినట్లు వెస్ట్ ఏసీపీ హనుమంతరావు తెలిపారు. ముఠాలో ఒకరిని అరెస్టు చేసి నిందితుడి వద్ద నుంచి 1200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని చెప్పారు. మిగిలిన వారిని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెస్ట్ ఏసీపీ హనుమంతరావు వెల్లడించారు. కొత్తపేట సీఐ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో రైల్వే అప్ యార్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇబ్రహీంపట్నంకు చెందిన సంద్రు సునీల్ బాబుని అదుపులోకి తీసుకొని 1200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. సునీల్ బాబును మరింతగా విచారించగా ఇబ్రహీంపట్నంకు చెందిన షేక్.కరిముల్లా, కొత్తపేటకు చెందిన మార్లి, షేక్.రెహమాన్, పుదులు అనే వారితో కలిసి గంజాయిని తెచ్చి విక్రయిస్తున్నట్లు తేలిందన్నారు.

ఇబ్రహీంపట్నం: గంజాయి కలిగి ఉన్న యువకుడిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేసినట్లు వెస్ట్‌జోన్ ఏసీపీ హనుమంతరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుడి వివరాలు ఆయన వెల్లడించారు. ఎస్ఐ పాపారావుకు వచ్చిన సమాచారం మేరకు కొండపల్లిలో గంజాయి కలిగి ఉన్న కుందేటి రాజేష్ పారిపోతుండగా వెంబడించి పట్టుకొని 1300 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చామని తెలిపారు. రాజేష్‌తో సంబంధం ఉన్న మరో ఐదుగురు వ్యక్తులను త్వరలో పట్టుకుంటామని ఏసీపీ చెప్పారు.

క్రికెట్ మహిళా జిల్లా జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) సెంట్రల్ జోన్ 2023–24 సీజన్ మహిళా క్రికెట్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే సీనియర్, అండర్–19, అండర్–15 జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు ఉమ్మడి కృష్ణా జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడహక్ కమిటీ చైర్మన్ టి.త్రినాథరాజు తెలిపారు. సీనియర్ మహిళా జట్టుకు కె.ఇ.డయానా (కెప్టెన్), పి.రంగలక్ష్మి (వైస్ కెప్టెన్), కె.దాత్రి, ఎం.భావన, టి.నివేదిత, ఎస్.కె.నిఖిత, ఎ.రోహిణి, పి.శ్రీజ, ఎండీ ముస్కాన్, ఎం.లేఖన, కె.వర్ధిని, ఎం.పూజిత, ఎం.అంజుమ్, బి.పుష్ప, ఎ.ఆశ, అండర్–19 జట్టుకు పి.రంగలక్ష్మి (కెప్టెన్), కె.వర్ధిని, పర్గిత, ఎం.లేఖన, ఎండీ జాష్‌మెహక్, కె.కీర్తి, బి.పుష్ప, ఎం.అంజుమ్, సి.హెచ్.గౌతమి, ఎస్.కె.నిఖిత, ఎం.గీతాంజలి, ఐ.చందన, వి.గాయత్రి, టి.నాగచంద్రిక, ఎం.సుజన, అండర్–15 జట్టుకు పి.లక్ష్మీఅపర్ణ (కెప్టెన్), ఎం.లక్షణ్య (వైస్ కెప్టెన్), బి.చైత్ర, ఆర్.ఇషికామయి, బి.తస్నీసాయి, ఆర్.రోహిణి, ఎస్‌డి ఉజ్మా, టి.గుణచంద్రిక, స్రవంతి, సి.హెచ్.ధనశ్రీ, ఆర్.చైతన్యప్రియ, కె.సౌఖ్య, జె.యశస్విని, తేజస్విని, ఆర్.మానసయశోధ ఎంపికైనట్ల తెలిపారు.

కుమార్తెను కాలేజీలో దింపి.. కానరాని లోకాలకు



ఘటన స్థలంలో శ్రీనివాసరావు మృతదేహం

కంకిపాడు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన ఘటనపై పోలీసు స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. అదనపు ఎస్ఐ జె.లక్ష్మి కథనం మేరకు... ఘంటసాల మండలం కొడాలి గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాసరావు (46)కు వివాహమై ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. రెండో కుమార్తె కీర్తన నిడమానూరు గ్రామంలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. కుమార్తెను కళాశాలలో దించేందుకు బైక్‌పై శుక్రవారం ఉదయం కళాశాలకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో నెప్పల్లి మసీదు సమీపంలో విజయవాడ–మచిలీపట్నం జాతీయ రహదారి మార్జిన్‌లో ఆపి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొనటంతో తీవ్ర గాయాలపాలై శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందాడు. తన సోదరుడు మృతికి లారీ నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయటమే కారణమంటూ మృతుడి సోదరుడు తుమ్మల వెంకట శివనాగశ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన యువకుడి మృతి

పెనమలూరు: కుటుంబ సమస్యలతో ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ ఎం.కిషోర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం... కానూరు డీఎస్ఆర్ కాలనీకి చెందిన బొమ్మిడి నరసింహస్వామి (20) ఆటోనగర్‌లో వెల్డింగ్ పనులు చేస్తాడు. అయనకు ఇద్దరు అక్కలు ఉండగా వారు వివాహం జరిగిన తరువాత భర్తలను వదిలేసి ఉంటున్నారు. అక్కల కాపురం సరిగ్గా లేకపోవటం ఇటీవలే తల్లి మృతి చెందటంతో నరసింహస్వామి మానసికంగా ఆందోళన చెందుతున్నాడు. ఈ నేపథ్యంలో జూన్ 26వ తేదీన ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకున్నాడు. కొన ఊపిరితో ఉన్న సమయంలో కుటుంబ సభ్యులు చూసి కానూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో అత్యవసర వైద్య చికిత్సకై చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నరసింహస్వామి మృతి చెందాడు. ఈ ఘటనపై ఆయన సోదరి వీరకుమారి ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

సెలవులో కలెక్టర్

చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టర్ పి.రాజాబాబు వ్యక్తిగత కారణాల నిమిత్తం మూడు రోజుల పాటు సెలవు పెట్టారు. తిరిగి సోమవారం విధులకు హాజరవుతారు. అప్పటి వరకు ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా జేసీ అపరాజితసింగ్ వ్యవహరించనున్నారు.

హత్యాయత్నం కేసులో పదేళ్ల జైలు

విజయవాడ స్పోర్ట్స్: హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ 12వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి పి.భాస్కరరావు శుక్రవారం తీర్పు చెప్పారు. కేఎల్‌రావు నగర్‌కు చెందిన వ్యక్తిపై చిట్టినగర్‌కు చెందిన సంగంరెడ్డి తనూజ్ అలియాస్ పాన్ పరాగ్ కర్రలతో దాడి చేశాడు. మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదనే అక్కసుతో బాధితుడిపై తనూజ్ ఈ దాడికి పాల్పడ్డాడు. 2021 సెప్టెంబర్ 26వ తేదీన ఓ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ఈ ఘటన జరిగింది. కేసు నమోదు చేసిన వెంటనే నిందితుడు తనూజ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గద్దం జయరామ్ కోర్టుకు వాదనలు వినిపించారు. ఏడుగురు సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో తనూజ్‌కు జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

నేడు ప్రత్యేక ప్రసంగం

మొగల్రాజపురం: సీ రాఘవాచారి మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న డిప్లొమా ఇన్ జర్నలిజం కోర్సులో భాగంగా శనివారం వర్చువల్ విధానంలో ప్రత్యేక ప్రసంగాలు నిర్వహిస్తున్నామని చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సింహపురి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.కిరణ్మయి ఆన్‌లైన్‌లో హాజరై గ్లోబల్ వార్మింగ్ అనే అంశంపై, 9 నుంచి 10 గంటల వరకు పూర్వ డీజీపీ అరవిందరావు హాజరై జర్నలిజం –సమాజం అనే అంశంపై మాట్లాడతారని పేర్కొన్నారు. జూమ్ ఐడీ 815 9892 6979, పాస్‌వర్డ్–12345 ద్వారా పాల్గొనాలని కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస బ్రిలియన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ ★ BS - MS (Honours) - Computer Science - AI, ML, Data Science - 5 years. After 4 Yrs BS, Complete MS in 1 year. ★ BBA - Business Analytics. Eli : Inter any Group. ★ B.Sc. BIG Data & Data Sci. Eli. : MPC / MEC. IBM Collaboration & Good Jobs. (C) : 99125 67659, 95813 84578

DISTANCE EDUCATION

■ ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A., M.Com, M.Sc., MBA, MCA అడ్మిషన్లు జరుగుచున్నవి. భవ్య అకాడమి (Since : 2001) అధరైజ్డ్ స్టడీ సెంటర్ ✆ 80747 27892

REAL ESTATE

■ అంబాపురం, విజయవాడ రూరల్, జక్కంపూడి, పి. నైనవరం మరియు పైడూరుపాడులో పొలం అమ్మదలచిన వారు సంప్రదించగలరు. ✆ 9912602024

PLOT FOR SALE

■ అతివేగంగా అభివృద్ధి చెందుతున్న గుడివాడ రోడ్డు పామర్రు లో బైపాస్ రోడ్డు సమీపంలో పూర్తి స్థాయి కాంపౌండ్ వాల్ ఉన్న 40 సెంట్లు స్థలం అమ్మకము సంప్ర॥ ✆ 96783 50553

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 96031 45395

■ కంకిపాడు మండలం, వణివేంద్రపాలెంలో ఈస్ట్ బైపాస్ రోడ్డు దగ్గర వెంటనే ఇల్లు కట్టుకోవడానికి అనువైన ప్లాట్లు అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 94902 21722

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 8886 177 699

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

జ్యోతిష్యాలయం

■ శ్రీ సాయి జ్యోతిష్యాలయం : జ్యోతిష్యం అంటే పుస్తకాలు, కంప్యూటర్ చూసి చెప్పేది కాదు. హస్తరేఖలు, నుదుటి రేఖలు బట్టి దేశ, విదేశ, విద్య, ఉద్యోగ, వ్యాపారం. ✆ 94416 59274, 70939 40441

TAILORING CLASSES

■ సాంప్రదాయ Boutiques టైలరింగ్ & ఫ్యాషన్ డిజైనింగ్ నేర్పబడును. మీకు తగిన విధంగా మీ ఇంటి వద్దకు వచ్చి కూడా నేర్పబడును. ✆ 99499 06399

TOURS & TRAVELS

■ చార్ ధామ్ 15/9, రామేశ్వరం–కాశీ–రామేశ్వరం 24/9, కాశీ యాత్ర 2/10, రామేశ్వరం 15/10 @ మహాదేవ టూర్స్. Ph: 9908844377

WANTED

■ బందర్ పోర్ట్ కి దగ్గరలో మూడా లేఅవుట్ ప్లాట్స్ 80 % బ్యాంక్ లోన్ తో ప్లాట్స్ సేల్ చెయ్యటానికి ఎక్జిక్యూటివ్స్ కావలెను జీతం +ఇన్సెంటివ్ ఇవ్వబడును. ✆ 7416947473

■ విజయవాడలో ఇంట్లో ఉంటూ వంట చేసి 3 సంవత్సరాల పాపను చూసుకోవడానికి ఆడ మనిషి కావలెను. సంప్రదించండి ✆ 72079 66068

■ ఆటోనగర్ ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేయుటకు హెల్పర్లు కావలెను. డ్యూటీ 8 గం. జీతం 10,500. ఆదివారం సెలవు. ✆ 8977766665, 9494446883

■ Wanted Female Staff for VAEC, A reputed abroad consultancy. Qlf. Graduate with Computer Knowledge, VJA. ✆ 98666 32840

■ Part Time Lady Tutors Needed for a School in Vijayawada.Salary: Rs.7000/-, .Timings: 4.30PM to 6.30PM. Cont: 85230 58441

■ విజయవాడ సిటీ, సింగ్‌నగర్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 8 (గం) 11, 12 (గం) 13 వేలు. ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత. ✆ 94402 29592, 92464 00592

■ A Super Speciality Hospital in Vijayawada Urgently Requied the following staff with experience: OPD Sisters, Nursing Staff (B.Sc /GNM) Jr. Accountant, Jr. HR, Telecaller. Contact: Mr. Nagasai. ✆ 70139 66783, 77023 23663.

■ VJA, నవరంగ్ థియేటర్ వద్ద ఆటోమొబైల్స్ & యాక్ససిరీస్ షాపునందు పనిచేయుటకు హెల్పర్స్ & బైక్ మెకానిక్స్ అనుభవం గల 25 సం. లోపు యువకులు కావలెను. ✆ 95507 91946

■ రిసెప్షనిస్ట్స్, హౌస్‌కీపర్స్, బిల్లింగ్ అసిస్టెంట్స్, కెప్టెన్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. వెంటనే సంప్ర॥ హోటల్ మమత, ఏలూరు రోడ్, విజయవాడ-2 ✆ 2571251

■ విజయవాడలో గల ప్రముఖ లిఫ్ట్ కంపెనీలో పనిచేయుటకు ఫిమేల్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్రదించండి ✆ 86888 81160

■ Wanted Qualified Teachers for Telugu, English, Science, PET & Spoken English. S.T.R.E.M. High School, Kothapeta, Vijayawada-1 ✆ 92926 59508

■ సెక్యూరిటీ గార్డులు 45 సం॥లోపు వారు కావలెను. 8 గం కు 10,000/-, 12 గం.లకు 15,000 సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. 8 గం. డ్యూటీ 15,000/-. ✆ 86393 88373

■ క్రాంతిరోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పనిచేయుటకు 10th ఆపై చదివినవారు 30 సం॥లోపు గల మేల్ అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెం. నందు సంప్రదించగలరు. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు Ph: 81798 68999

■ విముధ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్, VJA బిజినెస్ డెవలప్‌మెంట్ కొరకు టెలికాలర్స్-10 (F), టీం లీడర్స్10 (M/F) జీతం, ఇన్సెంటివ్, ఫారిన్ ట్రిప్, గిఫ్ట్, P/F టైం జాబ్ ✆ 83677 44786

■ WANTED Lady Teachers toTeach L.K.G to 10th Class All Subjects at Ramavarapadu, S.N.Puram, Singhnagar Area's, Sai Talent School. Cell: 9533664444, 9533435544.

■ మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90696 33520

■ Wanted Exp, Qua Regular Physics -1 post (30k pm), IIT Chemistry -1 post (32k pm) with free food & accom. Contact: 9490551116 9319979999 St.Antonys high school, Porumamilla, YSR Kadapa (district).

■ 16 సం॥లుగా విజయవంతంగా నడుస్తున్న ATC గ్రూప్ కంపెనీలో పని చేయుటకు M/ F అభ్యర్థులు కావలెను. qlf. 10th ఆపైన, Income: 13K-18K.సెల్: 63047 87951, 63051 86209

■ Job Vacancy. TIK PVT LTD. Age:18 to 45 Yrs, Qul: 10th to Any Degree, Salary: 18,000 to 25,000/- Contact Cell: 8074612837.

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K ఫోన్: 9848571888

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు కావలెను,ఆయా, వార్డ్ బాయ్స్,నర్సులు, వంటవారు, RMP Dr. Q: 5th -Degree, 10-30 వేల జీతం, లో+రూం ఫ్రీ. Hyd. ఫోన్ : 7995984445

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిలో ఇచ్చినటువంటి వివరాలను పరిశీలించి, పిదప ప్రతిస్పందించవలసిందిగా మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనదారులు తెలిపిన లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయమని కోరే ప్రకటనలతో మా పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లబ్బీపేట బ్రాంచ్ (03431), డి.నెం.39-10-5, వి.ఎన్.ఆర్ టవర్స్, లబ్బీపేట, విజయవాడ
ఆంధ్ర-520010, ఫోన్ : 0866-2475821, ఇ-మెయిల్ : ubin0803430@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు

[illegible] ... సెక్యూర్డు క్రెడిటార్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది.11.05.2023 న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట బ్రాంచ్, ... తేది.10.02.2022 నాటికి రూ.50,54,000/- ... + 10.02.2022 నుండి వడ్డీ & ఇతర ఖర్చులతో ... 1) శ్రీ అడ్డంకి శ్రీరామ్ (ఋణగ్రహీత), ఫ్లాట్ నెం.101, ... సంగీత టవర్స్, ... ప్లాటు నెం.11, ఎల్‌పి నెం.6/2014, ... పెనమలూరు గ్రామం & పంచాయితీ. [illegible]

వేలం తేది మరియు సమయం : 13.07.2023, ఉదయం 11.00 గం నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు, (10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : ఇ-వేలం ప్రారంభానికి ముందు తేది.12.07.2023 వరకు

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు -ఎ : కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, పెనమలూరు గ్రామం & పంచాయితీ, వి.ఎన్.కె గార్డెన్స్, ఆర్ఎస్ నెం.246/1, ప్లాటు నెం.11, ఎల్‌పి నెం.6/2014, ... 1256.35 చ॥గ॥ల ... VGTM UDA తో ... [illegible]

షెడ్యూలు -బి : ... సంగీత టవర్స్ ... ఫ్లాట్ నెం.101, 145 చ॥అ॥లతో గల కామన్ ఏరియా, 100.0 చ॥అ॥లతో ... [illegible]
శ్రీ అడ్డంకి శ్రీరామ్ గారి పేరున గల ఆస్తి.

రిజర్వు ధర : రూ.43,38,000/-	ధరావత్తు : రూ.4,33,800/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనల కొరకు దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్ సైట్ అనగా www.unionbankofindia.co.in ను సందర్శించగలరు.

అధీకృత అధికారి వారికి ఉన్న సమాచారం మేరకు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. ఆసక్తి గల బిడ్డరు వేలం యొక్క పూర్తి వివరములు మరియు ఆస్తి తనిఖీ చేసుకొనేందుకు అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్, శ్రీ డి.శ్రీనివాస రావు గారిని పైన తెలిపిన తేదిన సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన మొబైల్ నెం.94400 30202, ఇ-మెయిల్ : ubin0803430@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం

ఈ నోటీసు ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) / రూల్ 9(1) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 27.06.2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట బ్రాంచ్ (03131)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లబ్బీపేట బ్రాంచ్ (03431), డి.నెం.39-10-5, వి.ఎన్.ఆర్ టవర్స్, లబ్బీపేట, విజయవాడ
ఆంధ్ర-520010, ఫోన్ : 0866-2475821, ఇ-మెయిల్ : ubin0803430@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు

[illegible] ... ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట బ్రాంచ్, (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటార్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది.11.05.2023 న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట బ్రాంచ్, వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము తేది.10.02.2022 నాటికి రూ.46,69,400/- (అక్షరాల నలభై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) + 10.02.2022 నుండి వడ్డీ & ఇతర ఖర్చులతో సహా ఋణగ్రహీత, సహ-దరఖాస్తుదారు, హామీదారుల యొక్క పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ చంద్ర బాల వెంకట మురళి కృష్ణ (దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ అంతస్తు, తుమ్మల రెసిడెన్సీ, డోర్ నెం.74-32-1/1, రోడ్ నెం.5, పందారిపురం, అశోక్ నగర్, కానూరు, విజయవాడ-520007, 2. శ్రీమతి చంద్ర భూలక్ష్మి (సహ-దరఖాస్తుదారు) ఫ్లాట్ నెం.102, తుమ్మల రెసిడెన్సీ, రోడ్ నెం.5 పందారిపురం, అశోక్ నగర్, కానూరు, విజయవాడ-520007, వారి నుండి రాబట్టుకొనుటకు విక్రయం చేయుటకు నిర్ణయించినారు.

వేలం తేది మరియు సమయం : 13.07.2023, ఉదయం 11.00 గం నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు, (10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : ఇ-వేలం ప్రారంభానికి ముందు తేది.12.07.2023 వరకు

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, విజయవాడ యొక్క రిజిస్ట్రార్ జిల్లా యొక్క పరిధి, పటమట సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని, విజయవాడ సబ్ రిజిస్ట్రార్, పటమట గ్రామం యొక్క డోర్ నెం.74-2-1/1, వార్డు నెం.29, పాత అసెస్‌మెంట్ నెం.31600/570/6 మరియు కొత్త అసెస్‌మెంట్ నెం.595903,ప్లాట్ నెం.5,6,7 మరియు 8, ఆర్.ఎస్.నెం.233/1 లోని తుమ్మల రెసిడెన్సీ వద్ద గల గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.102 తో గల 3 బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్ ప్రస్తుతం పూర్తి అయి ఉన్నది. హద్దులు ఐటమ్ నెం.1:
తూర్పు : 30.00 అడుగుల వెడల్పు గల ఉమ్మడి బజార్,-156.0 అ॥లు, దక్షిణం : వెలగపూడి నాగభూషణం గారి ఆస్తి 84.6 అ॥లు, పడమర : వెలగపూడి రామ బ్రహ్మం మొ॥ వారికి ఉమ్మడి ఆస్తి,-156.0 అడుగులు, ఉత్తరం : సుంకర సత్య ప్రసాద్ గారి ఆస్తి 81.3 అ॥లు. విస్తీర్ణం 1437.87 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 1202.21 చ॥మీ॥లు.
ఐటమ్ నెం.2 : మొత్తం విస్తీర్ణం 1437.87 చ॥గ॥లులోని 71.89 చ॥గ॥లు లేదా 60.109 చ॥మీ॥ల అవిభాజ్యమైన మరియు అనిర్దేశ్యపు వాటా కలిగిన స్థలం విస్తీర్ణం : 1832.0 చ॥అ॥లు ఫ్లింత్ ఏరియాతో పాటు కామన్ ఏరియా మరియు బాల్కనీ మరియు 200.0 చ॥అ॥ల రెండు కార్ల పార్కింగ్ ఏరియాతో కామన్ ఉమ్మడి ఉపయోగాలు మరియు సౌకర్యాలు, యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : మెట్లు మరియు ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
శ్రీ చంద్ర బాల వెంకట మురళీ కృష్ణ మరియు వారి భార్య శ్రీమతి చంద్ర భూలక్ష్మి గారి పేరున గల ఆస్తి.

రిజర్వు ధర : రూ.69,78,000/-	ధరావత్తు : రూ.6,97,800/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనల కొరకు దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్ సైట్ అనగా www.unionbankofindia.co.in ను సందర్శించగలరు.

అధీకృత అధికారి వారికి ఉన్న సమాచారం మేరకు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. ఆసక్తి గల బిడ్డరు వేలం యొక్క పూర్తి వివరములు మరియు ఆస్తి తనిఖీ చేసుకొనేందుకు అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్, శ్రీ డి.శ్రీనివాస రావు గారిని పైన తెలిపిన తేదిన సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన మొబైల్ నెం.94400 30202, ఇ-మెయిల్ : ubin0803430@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం

ఈ నోటీసు ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) / రూల్ 9(1) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 27.06.2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట బ్రాంచ్ (03431)

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కె.ఎఫ్.సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ-520008, ఆం.ప్ర. ఫోన్ : 0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : చీఫ్ మేనేజర్, ఫోన్ నెం.98498 91226
ఆస్తి తనిఖీ కొరకు : ఫోన్ నెం.98488 51713

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా ... ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ... [illegible]

ఋణగ్రహీతలు : 1) శ్రీ షేక్ ఆరీఫ్, తండ్రి. షేక్ అల్లాభక్షు, ఫ్లాట్ నెం.307, 2వఅంతస్తు, అంజనా గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్, మసీదు వీధి, భాజీపేట రోడ్డు, గుంటుపల్లి పంచాయితీ, విజయవాడ రూరల్-521241. 2) శ్రీ షేక్ అల్లాభక్షు, తండ్రి. షేక్ ... ఫ్లాట్ నెం.307, 2వ అంతస్తు, అంజనా గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్, మసీదు వీధి, భాజీపేట రోడ్డు, గుంటుపల్లి పంచాయితీ, విజయవాడ రూరల్-521241.
డిమాండు నోటీసు తేది : తేది.12.05.2022
బకాయి మొత్తం : తేది.11.05.2022 నాటికి రూ.30,91,931/- (అక్షరాలు ...) + భవిష్య వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తరువాత జమలు తీసివేయబడును)

స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ వారి పరిధిలోని, విజయవాడ రూరల్, గుంటుపల్లి పంచాయితీ, భాజీపేట రోడ్డు, డోర్ నెం.8–58 వద్దన, ఆర్.ఎస్.నెం.288/1 లోని 4787.4 చ॥గ॥లు లేదా 3988.168 చ॥మీ॥లు ... ఫ్లింత్ ఏరియా 47.62 చ॥గ॥లు లేదా 39.816 చ॥మీ॥లు విస్తీర్ణం (884 చ॥అ॥లు ఫ్లాట్ ఏరియా + 121 చ॥అ॥లు కామన్ ఏరియా + 100 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియాతో గల పార్కింగ్ నెం.64) తో గల అంజనా గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్ లోని 2వ అంతస్తు ... 2 బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.307 ... రిజిస్టర్డ్ దస్తావేజు నెం.1063/2020, తేది.06.03.2020 ప్రకారం శ్రీ షేక్ ఆరీఫ్, తండ్రి. అల్లాభక్షు గారికి చెందినది. ... [illegible]

షెడ్యూల్-బి : ఈ పై హద్దుల యందు చెప్పబడిన అంజనా గ్రీన్ పార్క్ అను పేరు మరియు స్టైల్‌తో గల అపార్ట్‌మెంట్‌లో 2వ అంతస్తు నందు 884 చ॥అ॥లు ... + 121 చ॥అ॥లు కామన్ ఏరియా + 100 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.307 ... అపార్ట్‌మెంట్ ఫ్లాట్ యొక్క హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.27,00,000/-	ధరావత్తు : రూ.2,70,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేది : 24-07-2023	సమయం : మ॥ 12.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు	

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది.03-07-2023 నుండి 21-07-2023 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) ... www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices. ... https://www.mstcecommerce.com/auctionhome/ibapi ... [illegible]
2) [illegible]

గమనిక : ... MSTC ... (Pre-Bid EMD) ... [illegible]

తేది : 30-06-2023, ప్రదేశం : విజయవాడ | సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా